TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 54 ఆదివారం, మార్చి 22, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# రైతు భరోసా నిధుల విడుదల

## వేళ ప్రభుత్వం కీలక ప్రకటన

హైదరాబాద్ :రైతు భరోసా నిధుల పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. సంక్రాంతి సమయంలోనే ఈ నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని ప్రచారం జరిగింది. అప్పటి నుంచి వాయిదా పడుతూ వస్తున్న రైతు భరోసా నిధులు ఈ నెల 22న విడుదల కానున్నాయి. అయితే, గతంలో నిధులు జమ అయిన వారందరికీ తిరిగి ఈ సారి కూడా నిధులు అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే సమయంలో జమ విధానం పైన స్పష్టత ఇచ్చింది.తెలంగాణ రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. యాసంగి రైతు భరోసా నిధుల విడుదలకు నిర్ణయించింది. రేపు (ఆదివారం) సీఎం రేవంత్ సిద్దిపేట జిల్లా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో ఈ రైతు బంధు నిధులను విడుదల చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు



భరోసా పథకం కింద ప్రతీయేటా రెండు విడతల్లో ఎకరాకు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తోంది. అయితే, రబీ సీజన్‌కు సంబంధించి జనవరిలో రైతు భరోసా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఎన్నికల కారణంగా ఆలస్యమైంది. దీంతో ఆదివారం రైతుల అకౌంట్లో జమ చేయనున్నారు. రేపు మొదటి విడత నిధులను అధికారికంగా విడుదల చేస్తారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుంది. మూడు విడతల్లో నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నా... ఎకరం వరకు తొలి విడతలోనే అందరు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

### ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని నరేంద్రమోదీ ఫోన్..

## ఏం మాట్లాడారంటే..



ఇరాన్: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కి యాన్ ప్రధానినరేంద్ర మోదీ ఫోన్‌లో సంభా షించారు. ఈ సందర్భంగా రంజా ఎపర్షియన్ నూతన సంవత్స నౌరుజ్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు, ప్రపంచ సరఫరా గొలుసుకు ఆటంకం కలిగించే కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ప్రధాని ఖండించారు.నౌకాయానం స్వేచ్ఛగా కొనసా గాలని, నౌకామార్గాలు తెరచి ఉంచడం, వాటిని సురక్షితంగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇరాన్‌లోని భారతీయుల రక్షణకు ఆ దేశం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడటం ఇది రెండోసారి అని చెప్పారు. మార్చి 12న ఓసారి ఫోన్‌లో సంభాషించిన ప్రధాని.. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యమా ర్గాల్లోనే సంక్షోభాలను పరిష్కరించుకోవాలని ఇరాన్ అధ్యక్షుడికి సూచించారు.అనంతరం సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఖతార్, కువైట్, జోర్డాన్, మలేసియా, ఫ్రాన్స్ దేశాల అధినేతలతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు.

# ద్రవ్యోల్బణం పెరగొచ్చు

### మోదీ సర్కార్‌కు దిశానిర్దేశం లేదని రాహుల్ విమర్శ





న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు.'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు.నాలుగు రకాలుగా సామాన్యుడిపై ప్రభావంసామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) చెప్పారు.

# సిద్దిపేటకు రద్దు చేసిన నిధులు ఇవ్వు..

## లేదా ప్రజలకు క్షమాపణ చెప్పు..

### - సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు

హైదరాబాద్ : మాదేమో శ్రమ ఫలితం.. మీదేమో శిలా ఫలకమా.., ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మాది.. ప్రారంభోత్సవానికి కత్తెర మీదా అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రావడానికంటే ముందు జిల్లాకు రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1070 కోట్ల నిధులను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని.. మూడు సార్లు రైతు భరోసా ఎగ్గట్టారని.. వాటన్నింటినీ రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



రాశారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత సిద్దిపేట నియోజకవర్గానికి ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా వస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఇన్నాళ్లు మా నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని.. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ నియోజకవర్గం లేదన్నట్లుగా వ్యవహరించారని విమర్శించారు.. ఇప్పటికీ నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం పేరిట ఇక్కడ అడుగుపెడుతున్నారని.. ఈ సందర్భంగా మా నియోజకవర్గ ప్రజల తరఫున నిన్ను కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నానని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ ఫామాయిల్ ఫ్యాక్టరీ. కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరంగా మాట్లాడిన నీ చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. కోనసీమ, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కనిపించే ఫామాయిల్ మొక్కలను ఏ నదీ ప్రవాహం లేని సిద్దిపేట జిల్లాలో ఎలా సాగు చేశారో ఇప్పటికైనా మీకు అర్థమైందా..? అని ప్రశ్నించారు. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే ఈ మొక్కలు పెరుగుతాయి. మంచి దిగుబడి ఇస్తాయి. కరువు పీడిత సిద్దిపేట జిల్లాలో తేమ శాతం ఎక్కడి నుండి వచ్చిందో నీ వెంట ఉండే ఇంజనీర్లను అడుగు చేశారు.

# స్కిల్ యూనివర్సిటీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

### : కవిత

హైదరాబాద్ :యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్యపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యూనివర్సిటీలో నవంబర్, 2024 నుంచి కేవలం 920 మంది విద్యార్థులు మాత్రమే శిక్షణ కోసం పేరు నమోదు చేసుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు లెక్కలను యూనివర్సిటీ వెబ్ సైట్ లో ప్రచురిస్తోందని మండిప డ్డారు.మార్చి 20, 2026 నాటికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య 68,680గా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కల్ని ఆ యూనివర్సిటీ వెబ్ సైట్ లో ప్రచురిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్ అయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వెబ్ సైట్ లో తప్పుడు సమాచారాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం



అవుతున్న వేళ వెబ్ సైట్ ను పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు స్పష్టం అవుతోంది. మార్చి 21, 2026 నాటికి వెబ్ సైట్ లో 1000 మంది విద్యార్థులు అలాగే 68,935 మంది లెర్నర్స్ సందర్శించినట్లు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రచురిస్తోంది.ఇదే విషయంపై తెలంగాణ జాగృతి నుంచి స్పష్టమైన సందేశం వచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తి విశ్వాసం, సమగ్రతతో పనిచేయాలని వివరి ంచింది. వెబ్ సైట్స్ లో తప్పుడు లెక్కలతో కోట్ల మంది ప్రజలను తప్పుదారి పట్టించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఈ మేరకు ఇలాంటి విషయాల్లో తెలంగాణ జాగృతి ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేసింది. మరోవైపు ఇదే విషయంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో పోస్టు చేశారు.అలాగే రాష్ట్రంలో కేవలం 13వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని కవిత ధ్వజమెత్తారు. తాము ప్రజా బడ్జెట్ లో లేవనెత్తిన కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో పెట్టలేదని పేర్కొన్నారు. ఈ మేరకు మైనార్టీలు, దివ్యాంగుల సంక్షేమానికి ఆశించిన స్థాయిలో బడ్జెట్ లో కేటాయింపులు లేవని తెలిపారు

### రంజాన్ సందర్భంగా కేసీఆర్‌ను

## కలిసిన చిన్ననాటి స్నేహితుడు



హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిన్ననాటి స్నేహితుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ ఎర్రవెల్లి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్ మహమ్మద్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ వారికి రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా పలు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో ప్రార్థనలు చేశారు.

## డొనాల్డ్ ట్రంప్ సడన్ యూటర్న్ యుద్ధ విరామం




అమెరికా:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇజ్రాయెల్ తో కలిసి ఇరాన్ పై దాడులు కొనసాగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆశ్చర్యకరంగా యూ టర్న్ తీసుకున్నారు. యుద్ధ విరామాన్ని ప్రకటించారు. యుద్ధభూమి నుంచి 'నిష్క్ర మణ ప్రణాళిక'ను వెల్లడించారు. సైనిక లక్ష్యాలను పూర్తి చేయడానికి అతి సమీ పంలో ఉన్నామని పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న తన పెద్ద ఎత్తున సైనిక కార్యకలాపాలను క్రమంగా తగ్గించే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు.దీనికి సంబంధించిన సుదీర్ఘ కారణాలను ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు ట్రంప్. తమ విజయాలకు గీటురాయి అని భావిస్తున్న అనేక అంశాలను ఇందులో ప్రస్తావించారు. ఇరాన్ మిస్సైల్ సామర్థ్యాన్ని, రక్షణ, పారిశ్రామిక స్థావరాలను, నౌకాదళాన్ని, వైమానిక దళాన్ని పూర్తిగా ధ్వంసం చేశామని స్పష్టం చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాలనుఇచ్చారు.

# తిరుమల తరహాలో గుంటూరు విశాఖలలో మంత్రి గుడ్ న్యూస్



అమరావతి :తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ ఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహారభద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కీలక చర్యలను చేపడుతుందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడిం చారు.తిరుమల తరహాలో గుంటూరు, విశాఖలో ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యా దవ్ తెలిపారు. గుంటూరు మరియు విశాఖపట్నంలలో ఆహార నాణ్యత పరీక్షల కోసం అత్యాధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.గుంటూరు, విశాఖ పట్నంలలో ఆహార పరీక్షల ల్యాబ్ లుప్రస్తుతం రాష్ట్రంలో ఆహార నాణ్యత పరీక్షల కోసం సదుపాయాల కొరత ఉండడంతో, ఆహార నమూనాలను ఇతర రాష్ట్రాలకు పంపాల్సి వస్తుందని, అయితే ఇకపై తిరుమలలో ఏర్పాటు చేసిన నమూనా ఆధారంగా గుంటూరు, విశాఖపట్నంలలో ఈ ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కొత్త ల్యాబ్ లు అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.త్వరలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్స్ ఏర్పాటుఈ ల్యాబ్ లు ఎన్ ఎ బి ఎల్ ప్రమాణాలతో పనిచేసేలా ఏర్పాటు చేయబడతాయి అని ఆయన అన్నారు.విశాఖపట్నం, గుంటూరులో ల్యాబ్ లు త్వరలోనే ప్రారం భానికి సిద్ధంగా ఉన్నాయని, ఈ కేంద్రాలలో ఆహార నమూనాలను శాస్త్రీయంగా పరీక్షించి కల్తీ ఆహారాన్ని గుర్తిం చేందుకు సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొ న్నారు. దీని ద్వారా ఆహార భద్రతతో పాటు, ప్రజల ఆరోగ్య రక్షణ కూడా సాధ్యవ ఎవుతుం దన్నారు.తిరుమల తరహాలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్ తిరుమలలో కలిగిందన్నారు.

## ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం.పేదోడి కల.ను సాకారం చేస్తున్న రేవంతన్న సర్కార్



**మన మహతినేష్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మరికల్. మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో వడ్ల అనురాధ నూతన ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కటింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ , డిసిసి. జనరల్ సెక్రటరీ నాగన్న శ్రీనివాస్ రెడ్డి కన్మనూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు విజయారెడ్డి వార్డు మెంబర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మరియు ప్రజాప్రతినిదులు,ఎ పాల్గొన్నారు

## అమెరికాలోని జార్జియాలో మెడికల్ పీజీ సీటు సాధించిన నిడుగుర్తి ఆణిముత్యం డాక్టర్ కౌండిన్య శ్రీజ గౌడ్..



**మన మహతి న్యూస్ ప్రతినిధి** మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన డాక్టర్ కౌండిన్య శ్రీజ గౌడ్ అమెరికాలోని జార్జియా మెడికల్ కాలేజీలో పీజీ సీటు సాధించింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాజశేఖర్ గౌడ్ ఉపాధ్యాయుడు,పద్మావతి మాట్లాడుతూ శ్రీజ చిన్నప్పటి నుంచే చురుకైన విద్యార్థిని అని వైద్య చదివైన ఎం.బి.బి ఎస్ ను హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రిలో పూర్తి చేసిందని తదుపరి ఉన్నత విద్యకై 2025 డిసెంబర్ లో యునైటెడ్ స్టేట్స్ ఎమిలి స్టెప్ టు ఎంట్రెన్స్ రాయగ 300 మార్కులకు గాను 252 మార్కులు సాధించి అమెరికాలోని జార్జియాలో గల ప్రతిష్టాత్మక దక్షిణ ప్రాంతీయ వైద్య కేంద్రమైన ప్రైమ్ సౌత్ కన్సార్టియం రివర్డేల్ లో ఇంటర్నల్ మెడికల్ పీజీ సీటు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు.అనంతరం పెదనాన్న,పెద్దమ్మ రాజు గౌడ్,యమునలు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లాగా గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి అమెరికాలోని ప్రతిష్టాత్మక కాలేజీలో పిజి మెడికల్ సీటు సాధించడం చాలా సంతోషం అన్నారు.

## వర్కూర్ గ్రామంలో ప్రజా పాలన.ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**మన మహాతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గశీ మాగనూర్ మండలం వర్కూర్ గ్రామం.మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారం వర్కూర్ గ్రామంలో పలువురి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా ఓరుల ఇళ్లను ప్రారంభించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రూ.5 లక్షల సహాయంతో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం... ఏది నిజమైన జర్నలిజం..?

**లావుడియా పల్లవి రాజు నాయక్ రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ**




జర్నలిజం అంటే నేటి సమాజంలో దోపిడిలా మారింది. జర్నలిజం పేరు చెప్పుకుని జేబులు నింపుకుంటున్న చోరులను చూసి అక్షరాలు సిగ్గుపడుతున్నాయి..!అక్షరాలను ఆయుధాలుగా మార్చే చేతులు అవినీతిపనులకు అడ్డాగా మారుతుంటే కలం కూడా కన్నీరు కారుస్తుంది..! జర్నలిజం అంటే బ్రోకరిజం కాదు..తూటా లేని తుపాకి లాంటిది. రక్తం చూడని కత్తి లాంటిది.. నేలను చదును చేసే నాగలి వంటిది..!కాబట్టి అక్షర యజ్ఞం చేయండి.పేదల పక్షాన నిలబడి అవినీతి అక్రమాలను అక్షరంతో నిలదీస్తూ నిజాయితీగా న్యాయం వైపు నిలవండని ప్రతి అక్షరం అనుక్షణం జర్నలిస్టులను వేడుకుంటుంది.!కానీ ఈ వేదన నిజమైన జర్నలిస్టుకు మాత్రమే అర్థం అవుతుంది..!నువ్వు అనుకుంటావు అక్షరాలకు ఊపిరి పోస్తున్నా అని, కాని నీకో గుర్తింపును ఆ అక్షరాలే సంపాదిస్తున్నాయనే విషయాన్ని విస్మరించకు..! ఎందుకంటే అమ్మకంటే అత్యుత్తమమైనది అక్షరం. ఆ అమ్మను పిలవాలంటే అక్షరమే తోడవ్వాలి మరి... ఇదే నిజమైన జర్నలిజం...!! అని రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లావుడియా పల్లవి రాజు నాయక్ తెలపడం జరిగింది

## లోహిత గ్రామం లో : పోచమ్మ అమ్మవారినీ దర్శించున్న

**పెద్ద తండ గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ దంపతులు**
**డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ వరంగల్ జిల్లా గుగులోత్ వినోద రవీందర్ నాయక్.**




**వరంగల్ జిల్లా మార్చి 20 న్యూస్**
వరంగల్ జిల్లా సంగెం మండలం లోని లోహిత గ్రామంలొ పోచమ్మ అమ్మవారి బోనాల జాతర కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగాఉగాది పండుగ ను పురస్కరించుకొని అమ్మవారి ఆలయం గుడి లో సర్పంచ్ ఉప సర్పంచ్ దంపతులు వినోద రవీందర్ నాయక్, అమ్మవారి ఆశీస్సులు పొంది. గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని వీరితో పాటు మేము కూడా క్షేమంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్న సర్పంచ్ ఉప సర్పంచ్ దంపతులు. ప్రజలందరూ పోచమ్మ ఆలయం చుట్టూ రాత్రిపూట ఎడ్ల బండ్లు ట్రాక్టర్ ఆటోలు కార్లు టు వీలర్ వెకిల్ వాహనాల్లో భక్తులు అమ్మవారి గుడి చుట్టూ ప్రదర్శన చేసి అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూలలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు.అదేవిదంగా లోహిత.పెద్ద తండ గ్రామ ప్రజల అందరి మీద అమ్మవారి అశీసులు ఎల్లపుడు ఉడాలని మనసారా కోరుకుంటూ సర్పంచ్ దంపతులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

# శేరిలింగంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 21:**
రంజాన్ పవిత్ర పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.శనివారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, ముస్లిం సోదరుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ. “రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను” అని పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరలోనే పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**- స్వచ్ఛంద విరాళాల సేకరణ.**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం. భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను మక్తల్ పట్టణ కేంద్రంలోని కర్ని క్రాస్ రోడ్ దగ్గర పూలే చౌరస్తాలో ఏర్పాటు చేయాలని మక్తల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు నిర్ణయించాయి. ఈ క్రమంలో గతంలో అమరుడు నర్సింలు టీచర్ ఏర్పాటుచేసిన జ్యోతిబాపూలే విగ్రహంతో పాటు కొత్తగా సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసి ఈ ఇద్దరి మహనీయులను గౌరవించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తీర్మానించారు. ఈ క్రమంలో ఈ మహత్తర కార్యక్రమానికి మక్తల్ పట్టణ ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. అతి త్వరలోనే ఈ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవలసిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు. దళిత బహుజన చైతన్యం కలిగిన మక్తల్ పట్టణంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం మనందరి చైతన్యానికి నిదర్శనమని అన్నారు.ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు
దత్తాత్రేయ.అడ్వకేట్,
కె.రామాంజనేయులు గౌడ్
బీసీఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు.



డి.హెచ్.జి.పోలప్ప
నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు.
మద్దిలేటి మానవ హక్కుల కార్యకర్త,
పృథ్వీరాజ్
అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,
సూర్యచంద్ర- డిటిఎఫ్,
ఈసారి శ్రావణ్ కుమార్ -
జ్యోతిరావు పూలే బీసీ సంఘం నాయకులు,
జీర్గల్ నాగేష్ మాదిగ,
దళిత నాయకులు.
బి.కృష్ణ. అంబేద్కర్ యువజన సంఘం ప్రధానకార్యదర్శి,
బండారి వెంకటేష్ సామాజిక కార్యకర్త,
బాలకృష్ణ ఉప్పరపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,
జి.రంగప్ప యాదవ్
బీసీ ఐక్యవేదిక - రాష్ట్ర కోశాధికారి,
రాజశేఖర్ ముదిరాజ్లి
జిల్లా అధ్యక్షులు,
కె. అశోక్ గౌడ్,
వడ్డే రవికుమార్
బండారి ఆనంద్
బండారి రవికుమార్
బండారి మల్లేష్
టి. నరేష్
తదితరులు పాల్గొన్నారు

## దైవభీతితో గడిపినపుడే రంజాన్ ఉపవాసాల లక్ష్యం నెరవేరుతుంది :ఇస్లామీ హింద్ కొత్తగూడెం అధ్యక్షుడు : జహంగీర్ షరీఫ్ జమాతే

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
రంజాన్ మాసంలో ఉపవాసాల ద్వారా దైవ భీతితో గడిపినట్లుగానే మళ్లీ రంజాన్ మాసం వచ్చేవరకు దైవభీతితో గడిపినపుడే ఈ రంజాన్ ఉపవాసాల లక్ష్యం నెరవేరుతుంది అని జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్ అన్నారు.ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నిష్టతో పవిత్రం గా 30 రోజులు ఉపవాసాలు మరియు నమాజులు ఆచరించిన ప్రతి ఒక్కరు రాబోయే 11 నెలల కొరకు దైవం కల్పించిన శిక్షణ గా భావించి అదే దైవ మార్గం లో నడవాలని సూచించారు. ఈ మాసంలో ఆకలి దప్పుల బాధను ఎలాగైతే అనుభవించామో ఏడాది పొడవునా పేదవారి ఆకలిని అలాగే గుర్తెరిగి అవసరార్థులకు ఆహార పానీయాలు సమకూర్చాలని అదేవిధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదసాధలకు మందులు, అనారోగ్యసమస్యల చికిత్సకు అవసరమైన ఏర్పాటు కల్పించాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఐదు పూటలా నమాజును క్రమం తప్పకుండా ఆచరించారు, మిగతా 11 నెలలు కూడా అదే విధంగా ఆచరించాలని కోరారు. రంజాన్ మాసం మనకు కల్పించినటువంటి దైవభీతి పరోపకారం పేద సాధన హక్కుల




పట్ల మన యొక్క బాధ్యతని తెలిపినదో మనం క్రమం తప్పకుండా వారి హక్కులకి భరోసా కల్పించాలని అప్పుడే దైవం మనకు మన అంతిమ లక్ష్యమైన స్వర్గానికి అర్హతను ప్రసాదిస్తాడని అన్నారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయినటువంటి యువత అనవసర కాలయాపన కాకుండా సోమరుతనం వదిలి ఆదర్శవంతమైన జీవితానికి బాటలు వేయాలని సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించుకోవాలని హితవు పలికారు. యువకులు నిత్యం చైతన్యంగా ఉండాలని అందుకు నీ శ్రమే ఆయుధమని అదే నీ విజయానికి రాజ మార్గం గా మారుతుంది అన్నారు. ఈరోజు ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి ఈదుల్ ఫితర్ పండగ కేవలం ఒక వేడుకగా కాకుండా ఒక మానవత సందేశం కావాలని, మన హృదయాలను శుద్ధి చేసుకోవడానికి, మన సంబంధాలను బలపరుచుకోవడానికి, మన సమాజాన్ని మరింత న్యాయబద్ధంగా, దయా హృదయంతో కూడినదిగా మార్చడానికి వేదికగా మారాలని అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మన సమాజ నిర్మాణానికి మన దేశ భవిష్యత్తుకి కంగ్రాణబద్ధులై ఉండాలని కోరారు.జమాఅతె ఇస్లామి హింద్ కొత్తగూడెం సౌత్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేదసాదాలకు అవసరమైన పండుగ సామాగ్రి మరియు నూతన వస్త్రాలు అందచేయడం జరిగినది.

## కీసరలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ రాయల శ్రావణ్ గుప్తా**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసర మార్చి 21**కీసర మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా ఈ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా గుర్రం మల్లారెడ్డి ఎన్నిక కాగా, చైర్మన్‌గా రాయిల శ్రావణ్ కుమార్, జనరల్ సెక్రటరీగా ఆనబోయిన జంగయ్య ముదిరాజ్ బాధ్యతలు చేపట్టారు.ఉపాధ్యక్షులుగా శీలం శ్రీనివాస్, బండారి శంకర్ గౌడ్, చినింగిని బాలరాజ్, కనెబోయిన రమేశ్, మిట్టపల్లి రాఘవేంద్ర గౌడ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా పిమింటి కృష్ణారెడ్డి, గోరంటి ప్రవీణ్, మెట్టు సతీష్ యాదవ్, సుమన్ బన్నీ, జూపల్లి చంద్రయ్య ఎంపికయ్యారు. కోశాధికారిగా జూపల్లి రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా మెట్టు పరమేశ్ యాదవ్, చినింగని సుధాకర్, అల్లాదుర్గం ఆంజనేయులు, వెంకటేశ్ తదితరులు ఎంపిక కాగా, సలహాదారులుగా నాయకపు వెంకటేశ్, పన్నాల బుచ్చిరెడ్డి, ఎం. వెంకటేశ్ యాదవ్, పన్నాల సుధాకర్ రెడ్డి, బెలిదె



రమేశ్ గుప్త, చిత్తర్ల రమేశ్ గౌడ్, రామిడి ప్రభాకర్ రెడ్డి, రామిడి విజయ్ రెడ్డి, మచ్చాని జంగయ్య యాదవ్ పెద్ద, మచ్చాని జంగయ్య యాదవ్, నల్ల వెంకట్ రెడ్డి, శీలం మల్లేశ్, బి. అంజిరెడ్డి, మెట్టు మహేందర్ యాదవ్, జూపల్లి అశోక్, మాదూరి రవీందర్, కర్రె గణేశ్ తదితరులు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. భక్తులకు తాగునీరు, క్యూలైన్ వ్యవస్థ, పరిశుభ్రత, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. అలాగే పండుగలు, ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించి భక్తుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.స్థానిక భక్తులు, గ్రామస్థులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ 1,2 వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కార్పొరేటర్ రవి నాయక్





**హనుమకొండ జిల్లా మార్చి 21 మహతి న్యూస్ ప్రతినిధి :-**
హంటర్ రోడ్ క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 1వ మరియు 2వ డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్,సభ అధ్యక్షులు శ్రీధర్, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ విజయ్, వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పలివెలుపుల, అశోక్, కుమార్, లావుడియా రాజు నాయక్, వెంకటేష్, మోహన్ నాయక్, బిక్షపతి, ప్రశాంత్, శివ, రవి, వెంకన్న, మహిళలు యూత్ నాయకులు మొదలైన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో 13 డివిజన్లకు 13 డివిజన్లు బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆలోచనతో అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీకి బలోపేతం చేయాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉంటానని వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలని కార్యకర్తలతో పిలుపునిచ్చారు ప్రతి డివిజన్లో వారానికి ఒకసారి కార్యకర్తలతో పార్టీ బలోపేతానికి సమావేశం చేయమని గ్రామ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులకు కార్పొరేటర్ లకు పిలుపునిచ్చిన ఆరూరి రమేష్ మాజీ శాసనసభ్యులు...

# ఎస్ ఓ ఈ పాఠశాల నిర్మాణ పనులపై గురుకులాల సెక్రెటరీ సీతమహాలక్ష్మి పర్యవేక్షణ





**మన మహతి న్యూస్ భద్రాద్రి** ఎస్ ఓ ఈ పాఠశాలల నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు విచ్చేసిన గురుకులాల సెక్రెటరీ సీతమహాలక్ష్మి గారికి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ మరియు బృందం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్ ఓ ఈ పాఠశాలను సందర్శించి, ఉద్యోగుల క్వార్టర్స్, వాటర్ ట్యాంక్, డార్మెటరీ నిర్మాణ పనులను పరిశీలించారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జూన్ 10లోపు అందజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఈ ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కీసరలో భారీ భూ మోసం నకిలీ యజమానితో రిజిస్ట్రేషన్, ఐదుగురు అరెస్ట్



**మేడ్చల్ కీసర మార్చి 21 మహతి న్యూస్ ప్రతినిధి:-**
మేడ్చల్, కీసర: తేదీ 17.03.2026 న పిర్యాదుదారు శ్రీమతి మాదను మాధురి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె తండ్రి లేట్ మాదను ఇన్నయ్య , 1988 సంవత్సరంలో కుండనపల్లి, చాముండిపట్నం టిపిఎస్ కాలనీలో ఒక ప్లాట్ కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. 2021లో ఆయన మరణించగా, ఆ స్థలం ఖాళీగా ఉండటాన్ని గమనించిన కొంతమంది భూకబ్జాదారులు మృతుడి పేరును దుర్వినియోగం చేసి అదే పేరుతో మరో వ్యక్తిని నకిలీ యజమానిగా చూపిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసి, కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉప్పల వేణు మరియు దొనపటి వెంకట రెడ్డి ఆ స్థలం ఖాళీగా ఉండటాన్ని గమనించి, అసలు యజమాని లేదని భావించి కుట్ర పన్నారు. అదే పేరుతో ఉన్న మరో వ్యక్తి మాదను ఇన్నయ్యను గుర్తించి, అతని కుమార్తె గుండిగ జ్యోతిని డబ్బు ఆశ చూపించి ఈ కుట్రలో భాగస్వాములుగా చేసుకున్నారు.
ఈ కుట్రలో భాగంగా, కీసర సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రసాద్ అనే డాక్యుమెంట్ రైటర్ సహాయంతో, సంబంధిత అధికారుల సహకారంతో నకిలీ గిఫ్ట్ డీడ్ (డాక్ నెం . 10462/2025) నమోదు చేయించారు. అనంతరం ఆ స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని విక్రయించేందుకు ప్రయత్నించారు.ఈ కేసులో భాగంగా, తేదీ 20.03.2026 న నిందితులు ఉప్పల వేణు, దొనపటి వెంకట రెడ్డి, నకిలీ వ్యక్తి మాదను ఇన్నయ్య, అతని కుమార్తె గుండిగ జ్యోతి, మరియు డాక్యుమెంట్ రైటర్ ప్రసాద్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఇంకా ఒక నిందితురాలు అయిన సబ్-రిజిస్ట్రార్ (ఏ 6) పై దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజలకు సూచనలు:కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్కపల్లి ఆంజనేయులు ప్రజలకు క్రింది సూచనలు అందజేశారు భూమి కొనుగోలు ముందు అసలు యజమాని వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలి.పాత రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు ఈసీ (ఎంకంబ్రాన్స్ సర్టిఫికెట్ ) పరిశీలించాలి.అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.స్థలం సంబంధిత ఈసీ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి.
ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఇటువంటి మోసాలను నివారించవచ్చు.
ఆర్కపల్లి ఆంజనేయులుఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
కీసర పోలీస్ స్టేషన్, మల్కాజ్గిరి.

# గొర్రెలను కడుగుతూ అకస్మాత్తుగా చెరువులోపలికి పడిపోయిన వ్యక్తి..



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:-**
వంపుగూడ కాలనీకి చెందిన డి నిఖిల్ సన్నాఫ్ దిలీప్ వయస్సు 16 సంవత్సరాలు ప్రస్తుతం చదువుకుంటున్నాడు .ఈరోజు మధ్యాహ్నం 4 గంటల సమయంలో దిలీప్ మరియు అతని స్నేహితులైన హరీష్ ,దయాకర్ ,వంశీ ,అవేజ్ , స్లూక ,యశ్వంత్ , సత్తి వీరందరూ కలిసి గొర్రెలు మేపడానికి డంపింగ్ యార్డ్ ఆపోజిట్ లో గల ఎదుల వాణికుంట చెరువు దగ్గరికి వెళ్ళినారు. గొర్రెలు మేసిన తర్వాత వాటిని చెరువులోకి దింపి గొర్రెలను కడుగుతుండగా నిఖిల్ గొర్రెలను కడుగుతూ అకస్మాత్తుగా చెరువులోపలికి పడిపోయాడు . వెంటనే అతనీ స్నేహితులు నిఖిల్ ను వెతకగా అతని జాడ కనపడలేదు .వెంటనే నిఖిల్ స్నేహితులు పోలీసువారికి ఇన్ఫోర్మ్ చేయగా పోలీసు వారు అక్కడికి చేరుకుని డి ఆర్ ఎఫ్ టీం తో చెరువులు వెతకగా నిఖిల్ చిరు లోపల కనబడినాడు. వెంటనే బయటికి తీసి చెక్ వెంటనే మీనాక్షి హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించి నిఖిల్ చనిపోయిన తెలిపినారు. కావున నిఖిల్ తండ్రి అయిన దిలీప్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.....

# విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు :టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు

**- ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలు విద్యా పరిరక్షణ కమిటీ 20% డిమాండ్**
**- తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ 18% సూచన**
**- ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ 15% హామీ**



**మన మహతి న్యూస్ భద్రాచలం**
విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే సుమారు 0.6% నిధులు పెంచి ప్రస్తుత బడ్జెట్లో 8.22% మాత్రమే కేటాయించి రాష్ట్ర ప్రజలను విద్యాభిమానులను నిరాశపరచందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. భద్రాచలం టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన భద్రాచలం ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అరకొరగా విద్యారంగానికి నిధులు కేటాయించడం వలన పాఠశాలలలో కనీస సౌకర్యాలు కొరవడం తగినంత మంది ఉపాధ్యాయులను నియమించకపోవడం కారణంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పడిపోవడంతో పాటు విద్యా ప్రమాణాలు క్షీణిస్తున్నాయని అందు కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ ప్రయోజనాలు ఉపాధ్యాయుల వివిధ రకాల ఆర్థిక బిల్లుల విడుదల కాంట్రాక్టు టీచర్స్ ను రెగ్యులర్ చేయడం నూతన పిఆర్సికి బడ్జెట్ కేటాయింపు లాంటి విషయాలపై బడ్జెట్లో కేటాయింపులు లేదా ప్రకటనలు చేయకపోవడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆర్థిక ఆందోళనలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి 20% బడ్జెట్ అనివార్యమని విద్యారంగ కేటాయింపులపై ప్రభుత్వం పునః పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నదని బుటారి రాజు డిమాండ్ చేశారు. బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయుల రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫిట్మెంట్ ప్రకటించి పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు చేస్తున్నట్లు బుటారి రాజు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి జిల్లా కమిటీ సభ్యులు తాటి సత్తిబాబు సాగబోయిన కృష్ణబాబు పాయం కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# కృష్ణ మండల కేంద్రంలో.ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**మన మహతి.న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం కృష్ణ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సామూహిక నమాజ్లలో మండల ముస్లిం సోదరులంతా పాల్గొన్నారు.


# నిరుద్యోగ యువతకు వరం ఏ.కొండూరు మార్కెట్ యార్డులో నైపుణ్య శిక్షణ కేంద్రం

**- మార్కెట్ యార్డ్ గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
**చైతన్య నగర్ సమీపంలో నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు.**
**- తిరువూరులో స్కిల్ డెవలప్‌మెంట్ హబ్!**
**- ఏ.కొండూరు మార్కెట్ యార్డును పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ షా శావల దేవదత్!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.22**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఏ.కొండూరు మండలంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ( ఏఎంసి ) యార్డును సందర్శించారు. చైతన్య నగర్ సమీపంలో ఉన్న ఈ మార్కెట్ యార్డ్ గోడౌన్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకుని,త్వరలోనే ఒక భారీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో ఖాళీగా ఉన్న గోడౌన్లు శిక్షణ తరగతులు నిర్వహించడానికి,ల్యాబ్‌ల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.గోడౌన్ల ప్రస్తుత పరిస్థితిని,మౌలిక సదుపాయాలను కలెక్టర్ సమీక్షించారు.యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా వివిధ విభాగాల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించా రు.ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు,మార్కెట్ యార్డ్ సిబ్బంది మరియు స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే తిరువూరు పరిసర ప్రాంతాల్లోని వందలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ లభించి,కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ఏ.కొండూరు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రంజాన్ వేళ మొక్క నాటిన చిన్నారి ఉజైర్‌కు అభినందనలు



**మన మహతి న్యూస్** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామవరం ఈద్గా ఆవరణలో 4 సంవత్సరాల చిన్నారి ఉజైర్ మొక్క నాటి అందరి ప్రశంసలు అందుకున్నాడు. చిన్న వయసులోనే ప్రకృతి సేవపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అందరినీ ఆశ్చర్యపరిచాడు.ప్రకృతి హరిత దీక్షలో భాగంగా కె.ఎన్. రాజశేఖర్ వద్ద దీక్ష తీసుకున్న ఉజైర్, ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు అందుకున్న కార్యక్రమానికి అనుబంధంగా సేవలు చేస్తున్నాడు.ఈ సందర్భంగా లయన్ షేక్ దస్తగిరి మాట్లాడుతూ రంజాన్ రోజున మొక్క నాటడం శుభ సూచికమని, చిన్నారులు ఖాళీ సమయంలో మొబైల్‌కు దూరంగా ప్రకృతి సేవలో పాల్గొనాలని సూచించారు.ఉజైర్ చేసిన ఈ కార్యక్రమాన్ని రామవరం పరిరక్షణ సమితి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు అభినందించారు.

# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం.

**- - రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు చాణుక్య.**



**అనంతగిరి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం ప్రతి కార్యకర్త అజెండా అని వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర ఉప అధ్యక్షులు రేగం చాణుక్య అన్నారు. అనంతగిరి మండలం వేంగడ పంచాయతీ పెన్నంతి గ్రామంలో తోలుతా చొంపి వారి వివాహానికి హాజరైన ఆయన లంగుపర్తి గ్రామంలో పర్యటించి లంగుపర్తి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ జన్ని సన్యాసిరావు, అనంతగిరి వైసీపీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ మరియు వైయస్సార్సీపి కార్యకర్తలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం, చాణుక్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతమే లక్ష్యమన్నారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తూ గ్రామ స్థాయిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే పార్టీ ముఖ్య అజెండా అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జగనన్న కార్యకర్తలకు అత్యంత గౌరవంతో కూడిన పరిపాలన కొనసాగిస్తారని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఎన్నడూ లేని విధంగా దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలోపేతం ద్వారా రాబోయే కాలంలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర, వెంగడ మాజీ జెడ్పిటిసి గంగన్న, వాలసి సర్పంచ్ సెంబి సన్యాసిరావు, అరకు నియోజకవర్గ మండల యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్ కుమార్, జన్ని లక్ష్మణరావు, గుజ్జల రామ్మూర్తి, గొల్లూరి నారాయణ ఖూనీదొర వైయస్సార్సీపి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# గౌరవ పాలెం జమీయా మస్జిద్ ఆద్వర్యంలో - ఘనముగా రంజాన్ వేడుకలు

**మన మహతి ప్రతినిధి భ్రమరాంబ విసన్నపేట న్యూస్:మార్చి. 22**



రంజాన్ పర్వదిన వేడుకలు గౌరంపాలెం గ్రామంలో జామియా మస్జీద్ ఆధ్వర్యంలో ఈద్గా లో సాంప్రదాయ సామూహిక ప్రార్ధనలు జరిగాయి భారీ ఎత్తున ముస్లిం సోదరులు సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి సామూహిక ప్రార్థనలలో పాల్గొని ఒకరిని ఒకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారుఈ కార్యక్రమం లోమస్జీద్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది
మస్జీద్ప్రెసిడెంట్ గాషేక్ హుస్సేన్సెక్రటరీగాషేక్ సుల్తాన్ ఎన్నుకోవడం జరిగింది
ఈ పదవి కాలాన్ని 2.సంగా మస్జీద్ కమిటీ పెద్దలు నిర్ణయించడం జరిగింది
గత 17.సం.నుంచి కొనసాగుతున్న షేక్ మహబూబ్అదేవిధం గా నూతన ప్రెసిడెంట్, సెక్రటరి గ్రామ ప్రజల సమక్షం లోగ్రేస్ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ కమల్ అభినంధించి సన్మానించారు.

# పాత్రికేయుడు చంద్రయ్యకు మాతృవియోగం- ఆమెకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**పాములపాడు(మార్చి-21):-** పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామానికి చెందిన ప్రజాశక్తి విలేకరిగా గత పది సంవత్సరాలుగా పనిచేసే ప్రస్తుతం వార్త రిపోర్టర్ గా పనిచేస్తున్న చంద్రయ్య తల్లి మరియమ్మ(86) శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సమయంలో మృతి చెందారన్నా విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి డీ.స్వామన్న, సిఐటియు జిల్లా నాయకులు మేకల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏసేపు లు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. మరియమ్మ నలుగురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారన్నారు. ఆమె ఎంతో శాంత హృదయముతో



మరియు ప్రేమ మూర్తి ఇతరుల పట్ల ఆప్యాయతంగా



వ్యవహరించేవారని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# తిరువూరు జమియా మసీదులో ముస్లిం మత గురువు రిజ్వి ఆధ్వర్యంలో ఘనముగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.22**



తిరువూరు జమీయా మస్జిద్ లో మస్జిద్ ముస్లిం మత గురువు రిజ్వి ఆధ్వర్యంలో ఘనముగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భావం వచ్చిందని ప్రతి ఒక్కరు జాకత్ హాల్ ఫితర్ తప్పనిసరిగా చేయాలని సూచించిన ముస్లిం మత గురువు రిజ్వీ అనంతరం భక్తిశ్రద్ధలతో (దువా)ప్రార్థన నమాజులు నిర్వహించారు అనంతరం ముస్లిం సహోదరులు ఒకరు ఒకరు అలింగణం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఓట్ల కోసం హామీలు. గెలిచాక మౌనం.నిరుద్యోగుల ఆవేదన

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**శ్రీకాకుళం జిల్లా మార్చి 21**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగులను మోసం చేస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చంద్రబాబు ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆమె మండిపడ్డారు.ఉగాది సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులను పూర్తిగా నిరాశపరిచిందని, ఉద్యోగాల కంటే ఖాళీ తేదీలతో కూడిన క్యాలెండర్ను ప్రకటించి యువత ఆశలపై నీళ్లు చల్లారని ఎద్దేవా చేశారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో 2019--24 మధ్య 6,31,310 ఉద్యోగాలను కల్పించగా, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఒకే నోటిఫికేషన్ ద్వారా 1.34 లక్షల సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత ఉందని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి





ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత 1.72 లక్షల మంది వలంటీర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బందిని తొలగించి వారి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా కేవలం 10,060 పోస్టులతో సరిపెట్టడం నిరుద్యోగులను మోసం చేయడమేనని ప్రశ్నించారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినప్పటికీ, గత 22 నెలలుగా ఆ హామీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నిరుద్యోగ భృతిని బకాయిలతో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు.
పవన్ కళ్యాణ్, లోకేశ్లకు మంత్రి పదవులు లభించినా, నిరుద్యోగులకు మాత్రం నిరాశే మిగిలిందని విమర్శించారు. ఎన్నికల ముందు యువతకు భారీ హామీలు ఇచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యువతను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకుని, ఇప్పుడు వారి భవిష్యత్తును గాలికొదిలేశారని మండిపడ్డారు.నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లపై స్పష్టత లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, యువతకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

# రిజిస్ట్రేషన్ ఉద్యోగ శాఖ ఉమెన్స్ వింగ్ నుండి అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన - సబ్ రిజిస్టర్ దేవి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.22**

14-03-2026 న విశాఖపట్నం లో జరిగిన ఎన్నికలనందు రిజిస్ట్రేషన్ శాఖ మరియు స్టాంపుల డిపార్ట్మెంట్ నుండి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు సబ్ రిజిస్టార్ ఆఫీస్ నుండి సబ్ రిజిస్టర్ దేవి రాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉద్యోగుల శాఖ ఉమెన్స్ వింగ్ నుండి అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనట్లు రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ప్రకటించినట్లు సబ్ రిజిస్టర్ దేవి తెలిపారు.
ఈ సందర్భంగా.అసోసియేషన్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని కార్యవర్గం ప్రతిజ్ఞ చేశారు.



# ఆపదలో ఉన్నవారికి అండగా ఎమ్మెల్యే ఎంజీఆర్ -- సీఎం నిధులతో ఊరట

**శ్రీకాకుళం జిల్లా మార్చి 21**

పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాలకు చెందిన పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు 7,18,636/- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంర్ఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు




ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# 35వ వార్డులో రంజాన్ సంబరాలు

**సంగారెడ్డి,మార్చ్ 21,మన మహతి న్యూస్** :సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డులో రంజాన్ వేడుకలు 2026 మార్చి 21న అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులు, శవ్వాల్ మాసపు తొలి రోజున ఈద్-ఉల్-ఫితర్ పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ శివారులోని ప్రధాన ఈద్గా మైదానంలో 35వ వార్డుకు చెందిన ముస్లింలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మత పెద్దల ఆధ్వర్యంలో సామూహిక నమాజ్ నిర్వహించి, దేశ సౌభాగ్యం కోసం దువా చేశారు. ఫిబ్రవరి 19న ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ముగియడంతో, శనివారం ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి పండుగ జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు "ఈద్ ముబారక్" తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. 35వ వార్డు కౌన్సిలర్ మరియు స్థానిక నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి, క్రమశిక్షణకు ప్రతీక అని వారు కొనియాడారు. ముందస్తు ఇఫ్తార్ విందులు: పండుగకు ముందు రోజుల్లో వార్డు పరిధిలో పలుచోట్ల ఇఫ్తార్ విందులు నిర్వహించారు. ఇటీవల సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భారీ ఇఫ్తార్ విందులో పలువురు మంత్రులు, స్థానిక నాయకులు పాల్గొని సోదరభావాన్ని చాటారు.



# ప్రతి ఇంటికి సమాచారం -- ప్రతి యువకుడికి అవకాశం

**శ్రీకాకుళం జిల్లా మార్చి 21**

కొత్తూరు మండలం కురుగాం గ్రామంలో డోర్ టు డోర్ డ్రైవ్ ద్వారా ప్రజలకు ప్లాంట్ ప్రారంభం పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న అర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సంబంధించి పాతపట్నం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు కొత్తూరు మండలం కురుగాం గ్రామంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి 23న జరగనున్న ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా 42 క్లస్టర్లలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా సుమారు 20,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 55,000 నుంచి 60,000 వరకు పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్లు, విద్యుత్, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సభలు, బైక్ ర్యాలీలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.



అలాగే కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇంచార్జులు, కార్యకర్తలు, యువత మరియు టీడీపీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

# రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ కష్టాలు ఏజెన్సీల వద్ద జనం బారులు

**ఆదిలాబాద్ జిల్లా :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు తప్పటం లేదు. గ్యాసు కొరత లేదని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్యాస్ డెలివరీ కోసం ఏజెన్సీ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల నో స్టాక్ అంటూ బోర్డులు పెడుతుండటంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్న కస్టమర్లు : గ్యాస్ కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో వంట గ్యాస్ కొరత తీవ్ర రూపం దాలుస్తోంది. పలుచోట్ల ఖాళీ సిలిండర్లతో వినియోగదారులు క్యూలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుక్ చేసుకొన్న మూడు, నాలుగు రోజులకు కూడా గ్యాస్ సిలిండర్ డెలివరీ కాకపోవడంతో వినియోగదారులు ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఉదయం నుంచి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నా, సరిపడే గ్యాసు లేక చాలా మంది ఉట్టి చేతులతో వెనుదిరుగుతున్నారు. స్టాక్ ఆలస్యమైనందు వల్లే ఇబ్బందులు : ఆదిలాబాద్‌లో ఉన్న 3 ఏజెన్సీల్లో ఒకటి



మినహాయిస్తే మిగిలిన రెండు ఏజెన్సీలకు వచ్చే గ్యాసు వివరాలేవీ వెల్లడి కావటం లేదు. నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. ఫోన్లలో డెలివరీ అయినట్లు సందేశం వచ్చిందని ఏజెన్సీని సంప్రదిస్తే వారు చెప్పే సమాధానంతో ప్రజలు అయోమయంలో పడుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు వాటిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే నిర్వాహకుల నుంచి మాత్రం భిన్నమైన స్వరం వినిపిస్తోంది. స్టాక్ ఆలస్యమైనందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని, స్టాక్ వస్తే అందరికీ గ్యాస్ సర్దుబాటు చేస్తామని వారు చెబు తున్నారు. గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాసును కొంతమంది ఏజెన్సీ నిర్వాహకులు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారన్న వాదన కస్టమర్లలో బలంగా వినిపిస్తోంది. అధికారులు దీనిపై దృష్టి సారించి, సామాన్యులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు. "గ్యాస్ డెలివరీ ఇచ్చినట్లుగా మాకు మెసేజ్?లు వస్తునా ్నయి. కానీ గ్యాస్ పంపిణీ మాత్రం ఇంకా చేయలేదు. ఇక్కడకు వచ్చి అడిగితే అందరికీ అవే మేసేజ్?లు వస్తున్నాయి. లైన్?లో నిలబడు అని చెబుతున్నారు. డెలివరీ చేసినప్పుడు లైన్‌లో మేమెందుకు నిలబడాలి. మేము ప్రైవేట్ జాబులు చేసుకుని బతుకున్నాం. ఉద్యోగాలకు వెళ్లకుండా ఇలా రోజూ లైనలో నిలబడమంటారా సిబ్బంది మాతో ర్యాష్?గా మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్న సమస్య ఏంటంటే సమయం వృథా అవుతుంది. డోర్ డెలివరీ చేయాల్సిన కంపెనీలు అలా చేయడం లేదు. ప్రతి ఉదయం ఐదు గంటల నుంచి సిలిండర్లను ఇక్కడ పెట్టుకుని నిలబడుతున్నాం. స్కూళ్లకు వెళ్లాల్సిన పిల్లలకు, పనులకు వెళ్లాల్సిన పెద్దలకు ఇబ్బంది కలుగుతోంది. గ్యాస్ నిర్వాహకులు, ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం."- స్థానికులుఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలి : నాకు గ్యాస్ రాకుండానే డెలివరీ అయినట్లుగా సెల్?ఫోన్?లో మెసేజ్ వచ్చింది. ఇదే విషయం గ్యాస్? ఏజెన్సీ వారిని అడిగితే దానికి సాంకేతిక సమస్య ఉంది అని చెబుతున్నారు. మరో మార్గం లేక కట్టెల పొయ్యిపై వండుకుని తింటున్నాం. మేం పనులు చేసుకుంటూ బతికే వారం. గ్యాస్‌కోసం మూడు రోజుల నుంచి లైన్లో ఉంటూనే ఉన్నాం. ఇలా ఎన్ని రోజులు నిలబడి ఉండాలి. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నా' అని మరో వ్యక్తి రావడంలో జాప్యం అవ్వడం వల్ల పంపిణీ కొంత ఆలస్యమవుతుంది. సిలిండర్లు లేవు అనే వార్తలను ఎవరూ నమ్మొద్దు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవం. జిల్లా యంత్రాంగం కూడా అదే విషయాన్ని అందరికీ చెబుతున్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని సూచిస్తున్నాం. - గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

# జీవన్ రెడ్డి ఇంటికి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి.. బుజ్జగింపులు షురూ



**హైదరాబాద్ :** కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికి బుజ్జగింపులు మొదలయ్యాయి. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ ఇవాళ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చిస్తున్నారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి షాక్

**హైదరాబాద్, మార్చి 21:** బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై జరిగిన పోలీసుల దాడి, తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ సీజ్: అసలేం జరిగిందంటే.. మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ పరిధిలో ఉన్న రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఫామ్ హౌస్ డ్రగ్స్ కార్యాకలాపాలకు నిలయంగా మారిందనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. భూవివాదం - రెవెన్యూ అధికారుల నివేదికరోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ నిర్మాణం చుట్టూ అనేక చట్టపరమైన చిక్కులు ఉన్నాయి. అజీజ్‌నగర్‌లోని సర్వే నంబర్ 177/33లో సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫామ్‌హౌస్ నిర్మించారు. ఈ భూమిని 2006లో



రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ప్రభుత్వ 'భూభారతి' రికార్డుల్లో ఈ భూమి జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్ అక్రమాలు. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది. , దానికి సహకరించిన అధికారులు ఎవరు..? అనే కోణంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పోలీసుల చర్యలుఈ కేసులో పోలీసులు అత్యంత వేగంగా చర్యలు తీసుకున్నారు. రోహిత్ రెడ్డిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత, నేరుగా ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్, విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న కార్యక్రమాలు, భూ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు పోలీసులు అధికారిక లేఖలు రాశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన ఇప్పుడు వరుసగా చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అక్రమ నిర్మాణాలు, అసైన్డ్ భూముల ఆక్రమణలపై ప్రస్తుత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోండటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# హైదరాబాద్ చుట్టూ ఐటీ గ్రిడ్ కొడంగల్‌లో మల్టీ పర్పస్

తెలంగాణ ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌ను రూ.3,24, 234 కోట్లతో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పరిశ్రమలు, ఐటీ శాఖకు ప్రాధాన్యమిచ్చింది. పరిశ్రమల శాఖకు మట్నంగా రూ.3,490 కోట్లను, ఐటీ శాఖకు రూ.875 కోట్ల కేటాయింపులు చేసింది. దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో(జీసీసీల్లో) సుమారు 20 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్కమార్క వెల్లడించారు. 2024-25లో 70కి పైగా కొత్త జీసీసీలు నగరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కంపెనీ హైదరాబాద్ నగగరంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను నెలకొల్పిందన్నారు. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే ఐటీ పరిమితం కాకుండా.. నగరం చుట్టూ విస్తరించడానికి గ్రిడ్(గ్రోత్ ఇన్ డిస్‌పెర్షన్) విధానాన్ని ప్రోత్సహిస్తున్ననట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలకు టి-ఫైబర్ ద్వారా సురక్షితమైన హై-స్పీడ్ ఇంటర్నెట్



ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 424 మండలాల్లోని 8,888 గ్రామపంచాయతీలకు, 4,800 ప్రభుత్వ సంస్థలకు ఫైబర్ అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరాంతానికి 50 వేల ప్రభుత్వ సంస్థలకు ఈ సౌకర్యం కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకొని.. 9.39 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర డేటా సెంటర్ ఆధునికీకరణ కోసం అదనంగా రూ.100 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ పశ్చిమ ప్రాంతంలోని కొడంగల్ మున్ముందు ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. కొత్తగా నిర్మించనున్న రేడియల్ రోడ్-2 సమీపంలో భారీ ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను సమీకరించనున్నామని చెప్పారు. కొడంగల్ మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 3,245 ఎకరాల విస్తీర్ణంలో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ.241.96 కోట్ల కేటాయించామన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యూనిటీ మాల్‌కు రూ.173.16 కోట్లను, పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకాలకు మరో రూ.655 కోట్లను దాంతో పాటుగా హైదరాబాద్ నగరం మినహా మిగిలిన ఉమ్మడి 9 జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కోసం రూ.146.50 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిందని చెప్పుకొచ్చారు.

# హుజూరాబాద్ బీఆర్ఎస్‌లో సెగలు.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు



**హుజూరాబాద్, మార్చి 21:** హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్(దీ=ా) పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. గత కొంత కాలంగా కౌశిక్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై విసిగి పోయిన స్థానిక నేతలు, అనుచరులు త్వరలో పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణపై జమ్మికుంటలో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో సుమారు వందమందికిపైగా పాల్గొన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు నియోజకవర్గ రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. శుక్రవారం రాత్రి జరిగిన రహస్య సమావేశంలో పలువురు నేతలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కౌశిక్ రెడ్డి నిర్ణయాల వల్ల నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని కాదని, తన సొంత అజెండాను అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరం కలిసికట్టుగా ఉండి పార్టీని, తమ రాజకీయ భవిష్యత్‌ను కాపాడుకుంటామని తీర్మానించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ముసలం కాస్త పార్టీ ఫిరాయింపుల వైపు దారితీసేలా కనిపిస్తోంది. ఇప్పటికే అసంతృప్తి నేతలు కొందరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. త్వరలోనే జిల్లా మంత్రి సమక్షంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ వ్యవహారంపై గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# రంజాన్ పండగ వేళ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రార్థనలు

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపిస్తోంది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు (శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు.



పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగ నేడు జరుపుకుంటున్నారు.

# హైదరాబాద్ సమోసాలు ఇలా తయారుచేస్తారా అమ్మ బాబోయ్

**హైదరాబాద్ :** బిర్యానీ ఎంత ఫేమస్సో.. ఇరానీ చాయ్, వేడివేడి సమోసా అంతే ఫేమస్. నగరవాసులు గరం గరం చాయ్‌తో పాటు వేడి వేడి సమోసాలను అమితంగా ఇష్టపడతారు. అయితే మీరు ఎంతో ఇష్టంగా ఆరగించే ఆ సమోసాలు ఎక్కడ తయారవుతున్నాయి వాటిలో వాడే పదార్థాలు ఎంతవరకు సురక్షితం అని ఎప్పుడైనా ఆలోచించారా జియాగూడలో ఒక సమోసా తయారీ కేంద్రాన్ని చూస్తే మీరు అవాక్కవ్వడమే కాదు. ఆ దృశ్యాలు చూస్తే 'యాక్.. తూ' అనకుండా ఉండలేరు. అపరిశుభ్రమైన వాతావరణం, కుళ్లిన పదార్థాలు, ప్రాణాలు తీసే కల్తీ నూనెతో తయారవుతున్న ఈ సమోసాల గుట్టును టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని జియాగూడలో ఎటువంటి అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో సాగుతున్న ఒక భారీ సమోసా తయారీ యూనిట్‌పై హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (), టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి గత కొంతకాలంగా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా.. విచారణలో తెలిసిన విషయాలు అధికారులను సైతం విస్మయానికి గురిచేశాయి. ఈ యూనిట్‌కు ఎటువంటి లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్ లేదు. సమోసాల తయారీకి కుళ్లిన ఉడికించిన కోడిగుడ్లు, నాణ్యత లేని స్వీట్ కార్న్, నాసిరకం మైదా పిండిని వాడుతున్నట్లు



గుర్తించారు. ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన రీతిలో పదే పదే మరిగించిన నూనెనే వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దాంతో పాటు ఎటువంటి శుభ్రత లేకుండా సమోల మధ్యే నడుస్తూ అక్కడి పనివారు వాటిని తయారు చేయటాన్ని గుర్తించారు. ఈ దాడిలో రూ.5 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలు, యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేల సంఖ్యలో తయారు చేసిన సమోసాలు, మైదా బస్తాలు, యంత్రాలు ఉన్నాయి. నిందితుడు అబ్దుల్ రషీద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.

# డిండి, వట్టెంకు సమాన ఎత్తులో నీరందించాలి

**రామగిరి, మార్చి 21 :** ఏదుల రిజర్వాయర్ నుండి డిండి, పాలమూరు-రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టులకు ఎలాంటి వివక్ష లేకుండా ఒకే లెవల్‌లో నీటిని సరఫరా చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలోని మగ్దూం భవనంలో శనివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుండి 440 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తరలించే అవకాశం కల్పిస్తుండగా, డిండి ప్రాజెక్ట్‌కు మాత్రం




436 మీటర్ల ఎత్తు నుండి నీటిని తీసుకునేలా నిబంధనలు విధించడం నల్లగొండ జిల్లాపై జరుగుతున్న అన్యాయమన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ, కొంతమంది ఇంజినీర్లు అమసరిస్తున్న ద్వంద వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com